క్ర.నం: 74798



28—7—82

# చరిత్ర హీనుడు

యెలిశెట్టి శంకరరావు




"దండాలు, బాబు! నా పేరు మర్రిసెట్టు బాబయ్యా.నా వయసు మూడొందలేళ్ళు బాబు. నాపుట్టినూరు వోయిజాగు. పుట్టినకాణ్ణుంచి వోయిజాగు పోలీస్టేషన్ ఆవరణలోనే ఉంటన్నాను. ఓడల రేవుకాడున్న కొండంతెత్తు దిగి పోనాను. మరంసేత మూడొంద లేళ్ళుగా వోయిజాగులో అన్నీ సూస్తానే ఉన్నాను కాని బాబూ భయంసేత ఇన్నాళ్ళూ మాట్టాడ నేకపోనాను. ఇయ్యాల ఈ బాబు కాగితం, కలం తీసుకొచ్చి రహస్యంగా అప్పారావు గారెలా సచ్చిపోనాడు, ఫకీడుగాడు జైలు కెందు కెళ్ళినాడు నా సెవిలో సంగజ్జెప్పు నాను కత రాసుకుంటా నన్నాడు. అంచేత నోరిప్పి నాను బాబయ్యా?

అయేల!

రాత్తిరి పది గంటల వేళ—పోలీస్టేషను భయం భయంగా కునికిపాట్లు పడతందండి. ఈ దేశంలో పోలీస్టేషన్లకిభయమేంటి, బెగులేంటి? అయ్యెప్పుడు కుంభకర్ణుడి తమ్ముళ్ళా సుఖంగా నిద్ర పోతునే ఉంటాయి కందా అనీకండి, బాబయ్యా! పనీ పాటా లేని నాయాళ్ళు సమ్మె లేస్తారు ధరలు తగ్గించమనో, జీతాలు పెంచమనో; ఆళ్ళమీద లాఠీచార్జీ సెయ్యాల. ఏ డిఎస్పీ బాబో అర్ధరాత్రి పారొచ్చి ముండల కంపెనీ మీద రెయిడింగు కెల్దామంటాడు. పొట్ట కూటికోసం మానమమ్ముకుంటున్న ఆ గుంటల్ని తెచ్చి లాకప్పులో ఆడేయాల. పావుల మదుం కాడ పేకాట్లాడే నాయాళ్ళని తెచ్చి మాసెన్సు కేసులు బనాయించేయాల. రోడ్ల మీద జంతికలు, పకోడీలు, పళ్ళూ కాయలూ అమ్ముకునే వోళ్ళని సెదర గొట్టేసి ట్రాఫిక్కు క్లియర్ సేసేయాల. ఓలమ్మో! ఓలమ్మో! ఎన్ని పన్లు! ఇలాటిఎదవపన్లు ఏవీ లేనప్పుడు ఏ ఎదవ నాకొడుకులూ పొడుసుకు వచ్చి 'మారాజులాటి' ( డబ్బు లొచ్చే ) కేసులు లేనప్పుడు గందా పోలీస్టేషన్లకి సుకంగా నిద్దరట్టేది. వోయిజాగు లాటి మహాపట్నంలో ఇలాటి దరిద్ర గొట్టు కేసులేవీ లేకుండా ఎలా గుంటాయి కాని? ఆ యేళ ఇలాటి ఎదవ కేసులేవీ తగల్లేదు. క్రైయిం బ్రాంచి ఎస్పయి బాబు ఎవరో ఫ్రెండ్తో నవ్వుతూ కులాసాగా మాట్లాడతన్నాడు. పులుసు తాగిన పిల్లి లాగ మొహం పెట్టుకునుండే ఆ బాబు నవ్వుతన్నా డంటే పార్టీ పెద్దారస పార్టీ అన్నమాట. ఆ పార్టీ ఆ బాబుకి ఆనక వెయ్యో రెండో ఇచ్చినా ఆ ఎనక తనకి పదీ పరకా దొరకా పోద్దా అన్న ఆశ మిగతా జవాన్ల మొహాల్లో ఎలుగుతూ కనబడ్డాది.

ఇలాగాళ్ళందరూ ఆనందం గుండగా ఆ ఆనందాన్ని సెదర గొట్టడానికి మోగింది బాబు పోను!

ఆ పోను మాట్టాడింది డి ఎస్పీ బాబు.

'మనాళ్ళో మూడ్నెల్లగా మూడొందల ముప్పయ్యారు సైకిళ్ళు పోనాయి. పోలీసులు జీతాల్తీసుకునేది సెన్నెయ్యడానికా తిని తొంగోడానికా అంటన్నారు ప్రెజ! మరి నువ్వేటంటావు' అన్నాడు.

క్రైయిం బ్రాంచి ఎస్పై బాబు మొహంలో నవ్వు ఎగిరి పోనాదండి.

'అబ్బెబ్బె! నేద్సార్! ఇన్వెష్టిగేషన్ జరిపిస్తన్నాన్సార్! ఎవుడూ దొరకడం నేదు' అన్నాడండి బాబు.

ఆ మాట ఇని ఎస్పీ బాబు ఇంతెత్తెగిరి నాడండి.

'ఆళ్ళు దొరకరు మనం పట్టుకోవాలి. అంతగేని ఆళ్ళంతటాళ్ళే వొచ్చిని దొరికి పోతామంటే అప్పుడు మనం పట్టేసుకుని లాకప్పు లడీడానికి రెడీ అనిపోతే ఎస్సైలు, ఎస్పీలు, పోలీసులుఅక్కర్లేదు. టేషన్లన్నీ ఎత్తేనచ్చు.' అగ్గి నిప్పు అరసేతిలో ఎట్టినట్టు భయంకరంగా సెప్పినాడండి ఎస్పీబాబు. నిప్పందుకున్న ఎస్పీ బాబు మొహం సెమట్లట్టేసినాదండి.

'మరంసేత నాను సెప్పేదేటంటే మరో ఇరవైనాలుగ్గంట లోపల ఆడ్ని...అంటే ఎవుడ్ని ఆ సైకిళ్ళెత్తుకెళ్ళినోడ్ని తెచ్చి లాకప్పు లడీయండి. నేకపోతే ప్రజ వెర్రెత్తి పోతారు. పనీ పాటాలేని మన సైయోళ్ళకి పిటీషన్లెట్టేస్తారు. ఆనక ఆళ్ళు నా డొక్క, నాను మీ డొక్కలు సించేయాల. ఆ గొడవ లేకుండా రేపటికల్లా ఆడ్ని గాలించట్టుకుని కేసు బనాయించేయండి. నేకపోతే మీకు సస్పెన్షనార్డర్లు తప్పవు. అంచేత ఒళ్ళు దగ్గరుంచుకుని పన్జెయ్యండ'ని గదమాయించినాడండి.

'ఎస్సార్, రైటిస్సార్, సెల్యూట్ గొట్టి పోనెట్టేసి

వాడండి క్రంబంక్రొంచి ఎస్పీయి బాబు. ఆ బాబు వాలకం చూసి ఆందాకా మాట్లాడిన పార్టీ వోళ్ళు తెమ్మిరిగా జారిసేరండి. ఆ బాబు సెమట్లు ట్టేసిన మొహం ఎవులూ జూడకుండా జేబు రుమాలుతో తుడుసుకున్నాడండి. ఆ ఎనక హెడ్‌కానిస్టేబుల్ గుర్నాదాన్ని మిగతా జవాన్లని పిలిసినాడండి. సంగజ్జెప్పి 'మరంసేత ఆ సైకిళ్ళెత్తుకెళ్ళి వోడ్ని అట్టుకుంటారో నేకపోతే ఎస్పీబాబు ఇచ్చే సస్పెన్సనార్డర్లు అందుకుంటారో మీ ఇష్టం' అనేసి ఎమ్మబోతు ఎక్కాల్సిన యముడి నాగ మోటారు పైకి ఎక్కి ఆ బాబు ఎల్లిపోనాడండి.

జవానుబాబుల మొకాలు నెత్తురు సుక్క నేకుండా పాలిపోనాయండి. హెడ్‌కానిస్టేబుల్ గుర్నాదానికి డబ్బురాని కేసులు అట్టుకోవడమంటే మా పెద్ద సిరాకండి. అంతేకదండి. పైకి కైత్తుకెళ్ళి ఎదవ నాకొడుకంటే ఎవడో తలమాసినోడై ఉంటాడండి. ఆ తలమాసినోడు ఈపాటికి అవమిన్నాసి తాగి తందనా లాడిసి ఎదవ కడుపుకి తినేసుంటాడండి! అలా సెదవని పట్టుకుంటే ఏటొస్తాదండి బుగ్గి. అంసేత గుర్నాదం బాబు మా పెద్ద కోపవయిపోనాడండి. ఆ కోపంలో ముందస్తుగా డిపార్టుమెంటుని, ఆ తరవాత ఎస్పీ బాబుని బూతులు తిట్టేనాడండి. ఆ ఎనక జవాన్ల అమ్మల మీద తిట్టేనాడండి. జవానుబాబులు నొచ్చుకోలేదండి. మా బాగా అన్నాను గురూ అనీసి నవ్వేసినారండి. అంతే బాబు ఆళ్ళకి పెద్ద సదువు లుండవు కదండి. అంచేత నాజూకు తిట్లకి కాక నాటు తిట్లకి మా బాగా అలవాటు పడిపోనారండి. అదీగాక ఆత్మాభిమానవో అదేదో అలాటిదేదో వదిలేసి డిపార్టుమెంటులజేరినారు గదండి. అంచేత అలాటి తిట్లు ఆల్ని అట్టే బాధ పెట్టవండి.

గుర్నాదం బాబు ఆ తరవాత జవాన్లని వూరి మీదికి తోలినాడండి. సగం మంది డ్రెస్సేసికోండి, సగం మందికి మఫ్టీలో నండి. ఉరకలు పరుగుల మీద బయలెల్లినారండి.

• • •

సింహాచెలంగోడు పుట్టక ముందు బాబుని, పుట్టేక అమ్మని పొట్ట నెట్టేసుకున్నాడండి. ఆడి బాబు పోతూ పోతూ గాలీ ఎలుతురూ మా బాగా సొరబడీ గుడిసొటి ఒగ్గీసి పోనాడండి. ఆ తర్వాత సింహాచెలం గోడు గాలికీ దూలికీ పెరిగేసి పొతికేళ్ళ వయుసు తప్ప మరేటీ సంపాయించుకో నేక పోనాడు. పొతికేళ్ళ వయుసులో సస్తులున్నరోజులు లెక్కెట్టుకుంటూ ఏడుస్తున్న ఆడి నోరోజా పొదరమ్ము పెబువు సూసి రిక్షాబండి అద్దెక్కిచ్చి లాక్కోమన్నాడండి. రెండేళ్ళు అలాగ్గడిసేక అర్నెల్ల కిందట ఆడి రిక్షాకిపోలీసు నేమగుద్దీసింది. రాంగ్‌సైడొచ్చినావురా ఎదవ నా కొడకా అన్జెప్పి ఆడికి నాలుగు తగిల్చిచ్చి ఆడి దగ్గరున్న ఆర్రూపాయల ముప్పావలా లాక్కుని ఎలిపోయినారండిపోలీసోళ్ళు. సింహాచెలంగోడికి దుఃఖం ఆగనేదండి. అయితేఆడి ప్రొప్రయిట్రూ ఆడి దుఃఖం సూసి కరిగి పోనేదండి. రిక్షామూడుండ్లు సచ్చుడయి పోనాయి. బండి పిప్పయి పోనాది—బాగు సెయ్యడానికి నాలొగొంది లవుద్ది అన్జెప్పేసి ఆడికున్న ఒక్కగానొక్క గుడిసె లాక్కున్నాక సింహాచెలం గోడు

# యువత

## మీ సాహితీ సంపద

నిర్వహణ: మంజుశ్రీ

### గత సంచికలో ఇచ్చిన సాహితీ సంపద సమాధానాలు

1. ఏదైనా రచన మొదలు పెట్టే ముందు రచయిత అనుభవించే భావోద్వేగమూ, మానసికమైన శ్రమ, ప్రారంభించే వరకూ పడే తపన.
2. వింధ్య పర్వతాన్ని కదలకుండా, మెదలకుండా స్తంభింప చేసినవాడు అగస్త్యుడు. అదే ఆయన అసలు పేరై పోయింది.
3. గురజాడ అప్పారావు జీవితం సాహిత్యం గురించి రాసిన గ్రంథం ఇది. కె. వి. రమణారెడ్డి.
4. జమీన్‌రైతు.
5. త్యాగరాజస్వామి వారిది.
6. కాలజ్ఞానం అంటారు.
7. నార్ల వెంకటేశ్వరరావు. సీత జోస్యం.
8. జి. వి. కృష్ణారావు.
9. తాళ్ళపాక అన్నమయ్యది.
10. నా ఎరుక.

## 22

### ప్రశ్నలు

1. "పద్మపీఠిక కొలువున్న పద్మవోలె" ఎవరి తెలుగు నారి ఆడబిడ్డ?
2. భాష నాటకాలను గూర్చిన ప్రశంస కొడవటిగంటి కుటుంబరావు ఏ నవలలో ఉంది?
3. "బంగారు వంటి ప్రాయము సంగతి యే అకట రిత్తశయ్యకునొసగన్" అని ఎవరంటున్నారు?
4. "కన్యాశుల్కం నాటక కళ" అనే ఉత్తమ విమర్శ గ్రంథం రచించిన వారెవరు?
5. పల్నాటి వీరచరిత్రను మొట్టమొదటిసారి ఎవరు అచ్చులో తెచ్చారు?
6. కొటికలపూడి సీతమ్మ రచించిన పద్యకావ్యం?
7. ఏమి మగవాళ్ళు? అనే నాటికను రచించిందెవ్వరు?
8. గిడుగు రామమూర్తి పంతులు సప్తతి తమ జన్మ దినోత్సవాలు ఏ సంవత్సరం, ఎక్కడ జరిగాయి?
9. మహాపండితుడు, బౌద్ధ వాఙ్మయదార్శనికుడు రాహుల్ సాంకృత్యాయన్ తెలుగుదేశం సందర్శించిన వైనం తెలుగులో ఎవరి స్వీయచరి[త్ర] ద్వారా ప్రసక్తం?
10. అంతము లేని ఈ భువన మంత పురా... పాంథశాల. ఇరుసంజలు రంగుల ... అన్న దెవరు?

**సమాధానాలు వచ్చే సంచిక...**

## కొన్ని వివరణలు

1. శ్రీ కె. గోపాలశర్మ, ఉణుదుర్రు, పశ్చిమ గోదావరి జిల్లా ఇట్లా రాశారు—8 లో 8 వ ప్రశ్న మహాభారతం చివరి పర్వం పేరేమిటి అనేదానికి, 10 లో 4 వ ప్రశ్న ఆ చివరి పర్వం పేరుతో వెలువడ్డ ఆధునిక కావ్యం ఏది? అనే ప్రశ్నలకు ఇచ్చిన సమాధానం తప్పుకాదా అంటూ. చిట్టచివరి పర్వం స్వర్గారోహణమే అయినా చివరి పర్వం మహాప్రస్థానం కాకపోదుకదా! శ్రీశ్రీకి, మహాభారతానికీ సంబంధం సద్యస్ఫురణంగా స్ఫురిస్తుందా లేదా అనేదే అసలు ప్రశ్న! అయినా శ్రీ శర్మగారి సూచనకు కృతజ్ఞతలు.
2. శ్రీ సి. ఎస్. రావు, 1, నాచియ్యప్పన్ వీధి, మద్రాసు—600034 ఇట్లా రాస్తున్నారు—
12—5—82 సంచికలో (11 సంఖ్య ప్రశ్నా సంపుటి) "బంటురీతి కొలువీయ వయ్యా రామా" అనే ప్రసిద్ధ కృతి ఏ రాగంలో పాడతారు అనే ప్రశ్నకు ఆ తరవాత సంచికలో "హంసధ్వని" అని ఇచ్చిన సమాధానం సరికాదు ఆ కృతిని "హంసనాదం" రాగంలో పాడతారని తెలియజేసినందుకు కృతజ్ఞుణ్ణి. ఈ రెండింటి జన్య రాగాలు ఒకటి కావు. ఈ సవరణ అంగీకరించవలసిందే
3. 12 సంఖ్యతో ఉన్న ప్రశ్నా సంపుటిలో మొదటి ప్రశ్నకు సమాధానంగా శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి స్వస్థలం పిఠాపురం కాదు— దాని పక్కనే ఉన్న చంద్రంపాలెం అని సవరించుకోవాలంటూ పిఠాపురంనుంచి శ్రీ రామకృష్ణ గాంధీ. రాశారు. జన్మస్థలమని కాదు ప్రశ్నిస్తున్నది. శ్రీ కృష్ణశాస్త్రిగారి బాల్య కౌమారాలకు, పిఠాపురానికి విడదీయరాని సంబంధం ఉంది. జన్మస్థలమే స్వస్థలం కావాలని లేదు.

\- మంజుశ్రీ

హాయిగా విశాల ప్రపంచంలోకి వచ్చేసేడు. ఆ తర్వాత ఆడికి ఆకలి పుట్టింది. కోపం వచ్చింది. ఆలోచించింది. మూడోది తీర్చుకోవడం ముఖ్య మనిపించింది. కష్టపడదామని సూసేడు. ఎక్కడా కూలీ దొరకలేదు. "కడుపు నిండా తిండి తినాలను కోవటం మనిషి కనీసపు కోర్కె. ఆ కూటి కోసమే కోటి ఏసాలు ఏస్తాడు. న్యాయంగా దొరక్కపోతే ఏటి సేసైనా పొట్టకి పిడికెడు కూడు సంపాయించు కోవాల—లేకపోతే మనిషి బతుక్కి అర్థం లే"దని సిన్నప్పుడు ఎవులో సెప్పిన మాటలు ఆడికి గురు తొచ్చినాయండి. ఇప్పుడాడికి ఆ మాటలు అర్థ మయినట్టనిపించి జీవిత సత్యం గ్రహిం చేసేనని తెగ సంబర పడిపోనాడండి. ఆ రోజుల ఆకలి అణది గించి ఆ రోజు మొదటిసారి పూర్ణా మార్కెట్టు కాడ షాపు ముందు తాళం లేని సైకిలు కొట్టేసి కంచరపాలెంలో ఎనబై రూపాయల కమ్మేసేడు. తర్వాత ఆ పని సుఖంగానూ, హాయిగానూ పీలయ్యేడు. ఆర్నెల్లుగా అదే పన్లో ఉంటూ రెండొందల సైకిళ్ళు దొంగలాడి సుఖంగా బతికేస్తున్నాడు. ఆఖరుసారి ఆ రోజుల కిందట సైకిలమ్మిన డబ్బులు మొన్నటితో అయిపోయాయి. రెండ్రోజుల బట్టి తిండి లేదు. కళ్ళు తిరుగుతున్నట్టున్నాయి. ఉడిపీ హోటలు కాడ కాపు కాసేడు సింహాచలం.

• • • •

ఆర్నెల్ల క్రిందట ...

సిరు సీకట్లో ఎన్నెల శ్మశానంలో బుగ్గయి పోయిన శవం గాలికి సెదిరి సంద్రపు టొడ్డున ఇసకమీద సేరుకుపోయింది. ఎన్నెల్లో హాంకారం సేసనాగ ఎలిగిపోతున్నాడండి సెంద్రంబాబు. ఆ బాబు టౌను డియస్పీ బాబుకి ఒక్కడే కొడుకండి వెళ్ళె దిక్కండి. సెంద్రం బాబు సుట్టూతా సిన్న సేవల్లాగ దడి కట్టి కూకున్నారండి ఆ బాబు స్నేయితులు. ఆ బాబులంతా అప్పటికి ఇంకా కాలేజీల్లో సదువు కుంటున్నా అప్పటికే మందు రుసి సూస్సినారండి. ముండ రుసి సూస్సినారండి. రాత్రి కబ్బుల్లో గుడ్డ లిప్పుకుని ఆడోళ్ళు సేసే డేన్సులన్నీ సూస్సినారండి. సుఖాలన్నెప్పుడివన్నీ సూస్సి ఆ బాబు లందరికీ మామూలు సుఖాల మీద ఇరక్తి పుట్టేసినాదండి. మరింకేటి థ్రిల్లింగ్ అవేటో బాబు నాకి నోరు దిరగటండి. దానికోసరం ఏదైనా సేద్దారేట్రా అన్నారండి ఆ బాబు స్నేయితులు. సదేవన్నాడండి సెంద్రంబాబు. మరయితే ఏటి సేద్దాంరో నువ్వే సెప్పరే—నువ్వే మాకు నాయకుడివి మూరాజువిగందా! అన్నారండి కవం బాబులు. సెంద్రంబాబు సిటం సేపు ఆలోసించినాడండి. ఆలోసించి, ఆలోసించి 'ఒరే! సరదాకి స్కూటర్లో, సైకిళ్ళో దొంగతనా లేస్తే ఎలాగుంటదిరా' అనడిగినాడండి స్నేయితుల్ని 'మా బలేగ సెప్పినావురా! అల్లదేదో సినిమాలో జేమ్సుబాండుగాడు అలాగే గందా సేసినాడు. అడి దొంగతనాలు సూస్తుంటే మనకి ఒంటిమీద ఈకలు నిక్కబొడిసి పోనేదా?' అన్నారండి సేస్త గాళ్ళు.

'పర్మిగం డంటే నేగండి' అనుకున్నారండి అందరూ కలిసి. నెగిసినారండి అందరూను.

## పాఠకులకు విజ్ఞప్తి

**పోస్టల్ రేట్లు పెరిగినందువల్ల పోస్టుద్వారా తెప్పించుకొనే వారికి 'ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక' చందా రేట్లు సవరించవలసివచ్చింది. ఈ రేట్లు 16-6-82 తేదీ సంచిక నుంచి వర్తిస్తాయి.**

**పాఠకులు ఈ విషయం గుర్తించి సహకరించాలని ప్రార్థిస్తున్నాము.**

**కొత్త చందా రేట్లు ఇలా ఉంటాయి;**

| వివరాలు | ఏజంటుద్వారా రు. పై. | పోస్టుద్వారా రు. పై. |
|---|---|---|
| మూడు నెలలకు | 19-50 | 22-75 |
| ఆరు నెలలకు | 39-00 | 45-50 |
| సంవత్సరానికి | 78-00 | 91-00 |

**మార్కెటింగ్ మేనేజర్**

సీకట్లో రోడ్డు మీద స్కూట రెక్కేసే వో పడుసు జంట రామకృష్ణా బీచిలో సరసాలాడుకుం టున్నారండి. అది సూసినారండి సెంద్రంబాబు, ఆరి స్నేయితులూను. అంతేనండి. తర్వాత ఆ పడుసు జంట మళ్ళెప్పుడూ ఆళ్ళ స్కూటర్ని కానుకోలేక పోయేరండి. మంత్రం వేసి మాయ జేసినట్టు దొంగతనం జేస్సి ఎవులికీ పట్టుబడ నందుకు సెంద్రంబాబు, ఆరి స్నేయితులు ఒక ళ్ళొకలు అభినందించేసుకున్నారండి. ఆనందించినా రండి.

తర్వాత ఆళ్ళకా ఆనందం అలవాటయి పోనా దండి. మందుకెల్డానికి ముండల కెల్డానికి డబ్బు లేక పోయినప్పుడు స్కూటర్లు దొరక్కపోతే సైకిళ్ళు దొంగలాడేవోరండి. అసమ్మాసి సుఖంగా జల్సాసేస్తా ఉండేవోరండి. అలాగ ఆర్నెల్లరోనూ మాటరనై మూడు సైకిళ్ళు దొంగలాడినారండి.

ఆ యేళ ఆ బాబులు సరదా సేసుకుందా రను కున్నారండి. కాస్త డబ్బులేవ్వండి. అంచేత కురపా మార్కెట్టుకాడ కాసినారండి.

• • • •

ఉడిపీ హోటలు కాడ కాపు కాసి రెండు గంటలు గడిసినా ఏ ఎదవనా కొడుకు అక్కడ సైకిలెట్టేటట్టు కనపళ్ళేదండి సింహాచెలంగాడికి. అడలాగ గోతికాడ నక్కనాగ కాసుక్కూసున్నా డండి. ఇంకో గంట గడిసేసరికి ఎవడో తలమాసినోడండి సైకిలట్టుకొచ్చి కాఫీ తాగుదారని హోటలు లోపలి కెళ్ళినాడండి. సింహాచెలంగాడి మొఖంలోకి ఎలుగొచ్చినాదండి. ఆనందంగా ఎంగిలాకుంకోసం నాలుక ఎగబడిన గజ్జికుక్క లాగ ఆశగా సెయ్యేసి స్టాండు లేపినాడండి.

దిక్కుమాలిన శవాన్ని సూసిన నక్కల్లాగ కాసినారండి మఫ్టీలో కిళ్ళీబడ్డీకాడ బీడీలు కాలుస్తున్న పోలీసు బాబులు. సింహాచెలంగాడి సెయ్యట్టుకుని సిన్నవవ్వు నవ్వేరండి. సింహాచెలంగాడి మొఖం పాలి పోనాదండి.

• • • •

సెంద్రంబాబు, ఆరి స్నేయితులూ కురపా మార్కెట్టుకాడ అరగంట సేపు గడిపేసరికి వో సైకిలు దొరికినాది బాబు. ఆ బాబు సైకిలు స్టాండు తీసేసరికి వో డ్రస్సేసికొని ఉన్న జవానుబాబు ఎలిసొచ్చి సెంద్రంబాబు సెయ్యట్టుకున్నాడండి సీకట్లో. ఎలుతుర్లో ఆ బాబు మొగం సూసి డియస్పీ బాబు కొడుకనేసి పోల్సిసి సెయ్యొగ్గేసి సెల్యూట్ కొట్టినాడండి. సెంద్రంబాబు ఆ జవాను బాబు సేతిలో వో పచ్చకాగితం పెట్టినాడండి. జవానుబాబు మరో మారు సెల్యూట్ గొట్టి ఎనక్కి తిరిగి సూడకుండా ఎల్లిపోనాడండి.

• • • •

అట్టుకున్న సైకిలోట్టపాటు సింహాచెలం గోడ్ని టేషను కట్టుకొచ్చినారండి. ఆడ్ని సూడగానే గుర్నాదం బాబుకి మా సెడ్డకోప మొచ్చినాదండి. దుఃఖం కూడా వచ్చినాదండి. ఎందుకంటే నండి.

అంతకుముందే ఎప్పీ బాబు నాలుగు పోస్టు జేసి ఎనిమిదిసార్లు తిట్టేనాడండి. ఈ ఎదవ నంచేకదా నా ఇన్ని మాటలు పడాల్సొచ్చిందని ఆ బాబు నా పెద్ద ఇదయిపోనాడండి. ఆ దుఃఖంతో ముందు సింహాచెలంగోడి మోకాళ్ళ మీద, మోసేతి మీద కొట్టేనాడండి. సింహాచెలంగోడు సెలించనేదండి. 'నాను కొట్టిన దెబ్బలన్నీ దున్నపోతుమీద వాన గురిసినట్టాయి పోనాది. ఈ ఎదవేటి సెలించనే' దని గుర్నాదం బాబు మరి కొద్దిగా ఉక్రోష పడిపోనాడండి. మరి రెండేసి నాడండి. సింహాచెలంగోడ్ని గుర్నాదం బాబు కొడతా ఉంటే సుట్టూ సేరిన జవానుబాబులు సరదాగా సినిమా జూసినట్టు జూసినారండి.

గుర్నాదంబాబు రెచ్చిపోనాడండి. రెచ్చిపోయి సింహాచెలంగోడి గుండె మీద, పక్కలోన్నూ, కొట్టకూడని చోట్లా గుబీక్ గుబీక్మని సేతులో గుద్దేసి, బూటుకాళ్ళతో తన్నేసినాడండి.

అంతేనండి!

సింహాచెలంగోడి భూమ్మీది నూకలు కోళ్ళేరిన కున్నాయండి.

సింహాచెలంగోడు కునికిసం తర్వాత గుర్నాదం బాబు కోపం నుంచి తేరుకున్నాడండి. ఆడు సచ్చిపోనాడని తెలిసినాక ఆ బాబు గుండె జారి పోనాదండి. సుట్టూ సేరిన జవాన్ల మొఖల్లో నెత్తురు సుక్క గూడా నేదండి. తెల్లగా పాలిపోనాయండి. స్టేషన్ గోడ మీద పాకుతున్న పురుగుని బల్లినోగ్గేసి పకపకా మూలకెల్లి దాగుండి పోనాదండి. కాని పురుగు బతకనేదండి. మరో మూల్నుంచి మరో బల్లొచ్చి ఆ పురుగుని తినేసినాదండి. పురుగంటే శవండి. గుర్నాదం బాబుకి పట్టిన శవండి.

• • • •

గుర్నాదం బాబు బుర్ర పకపకా పాదరసం నాగ పన్జేస్తున్నాదండి. ఆ బాబు షాక్ నుంచి తేరుకునే సరికి రాత్రి పదయిందండి. స్టేషన్ భయం భయంగా కునికిపాట్లు పడతందండి. శవం సుట్టూ పువ్వుల్లాగ ఆ బాబు సుట్టూ జవాన్లు కూకుని నగతగా అలో సన్లో పడిపోనారండి. ఏవండి బాబు సంగతి. శానా సేపటికి గుర్నాదం బాబు పెదవి విప్పి టీ అట్రా మన్నాడండి. ఓ జవానుబాబు లగెత్తి కెల్లి టీ అట్టుకొచ్చినా డండి.

శాంతంగా టీ తాగి, నాలుగు సిగిరెట్లు తగలేస్సి నోరిప్పి, 'సింహాచెలం గోడ్ని సైకిల్తో అట్టుకు రావడం ఎవులైనా సూసేరేట్రా?' అని అడిగేడండి.

'నేద్సార్—ఎవుళ్ళూ సూడ్నేదు. సీకట్లో కదా అట్టుకొచ్చాం. స్టేషను ముందున్న టీ కొట్టు పకీరుగాడు తప్ప మరెవరూ సూడ్నేదు సార్!' ఓ జవాను బాబు సెప్పేడండి.

సేటంసేపు ఆలోసించిన గుర్నాదం బాబు ఉషారుగా నెగిసేడండి. ఇద్దరు జవాన్లని పిలిసి సెవిలో ఏటో సెప్పేడండి. మరో ఇద్దర్ని పిలిసి మరేటో సెప్పేడండి. నలుగురూ బయటెల్లినారండి!

గి అరగంట గడిసినాదండి.

ఖ: రోడ్డంతా సిరు సీకటిగా ఉంది. సలికాలంవల్ల ఇళాసం ఎవుల్లా రోడ్ల మీద తిరగడం నేదండి.

వాళ్ళ

మ్మా

# నటరత్నాలు

ప్రముఖ నటుడు, రచయిత శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారు నిర్వహిస్తున్న 'నటరత్నాలు' శీర్షిక వచ్చేవారం ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో పునః ప్రారంభమవుతుంది.

- ఎడిటర్

రోడ్డవతల కొళాయికాడ ఈదిదీపం మసగ్గా ఎలుగుతున్నాదండి. టప్పున ఓ రాయొచ్చి దానికి తగిల్నాదండి. పూర్తిగా సీకటయిపోనాదండి.

పోలీసు స్టేషన్లోంచి ఇద్దరు మనుషులు గబగబా మరో మనిషిని మోసుకు తెచ్చి కుళాయిగట్టు మీన పడుకోబెట్టి ఇద్దరూ మళ్ళీ స్టేషన్లోకెళ్ళిపోనారండి.

ఇప్పుడు అక్కడున్నది ప్రాణంలేని మనిషండి. సింహాచెలంగోడి శవం అండి.

• • • •

రాణి బొమ్మకాడ కొంపా గోడూ లేని సన్నాసోళ్ళందరూ పడుకుంటారండి. పకీరుగాడు అక్కడే పడుకున్నా డండి.

పకీరుగాడు సిన్నప్పుడు బాగా దయిద్రం అనుభగించినాడండి. ఆడి బాబు నారాయణ ఆడికి పదేళ్ళప్పుడు ఆడమ్మని వొదిలేసి మరెవర్తినో లేపుకెళ్ళి పోయేడండి. అళ్ళమ్మ అక్కడా ఇక్కడా పాచిపన్లు సేస్తూ ఆణ్ణి ఇరవై ఏళ్ళొచ్చేదాకా పెంచి ఆ తర్వాత టి. బి. వొచ్చేసి సచ్చేసినాదండి.

అందాకా హాయిగా తిని తొంగోని ఇంకా టయిముంటే సీట్లు పేకాడూ గడిపిన ఫకీరు గోడికి ఎలా బతకాలో తెలీక రాములమ్మ ముండల కంపెనీలో ముందు బ్రోకరుగా సేరినాడండి. ఆ తరవాత గుంటల్ని సంపాదించి ఆడే సొంతంగా కంపెనీ ఎట్టుకున్నాడండి.

కంపెనీ ఎట్టుకున్నాక ఆడి పని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగినాదండి. అయితే ఆడికా సుఖం అట్టే కాలం నిలబళ్ళేదండి.

ఒక రోజు ఆడి కంపెనీకి బంగారు బొమ్మ లాంటి అమ్మాయిణ్ణి ఎవుళ్ళో తీసుకొచ్చి అమ్మినారండి. ఆ అమ్మాయిణ్ణి సూడగానే పకీరుగాడి తనువూ, మనసూ రెండూ పులకరించి నాయండి. ఆ అమ్మడి పేరు లచ్చిమండి. ఫకీరుగాడు లచ్చిమిని అమ్మకానికి పెట్టకుండా తన కోసం అట్టే పెట్టుకున్నాడండి.

రాత్రయ్యేసరికల్లా ఇదివరకట్లా తాగుడు మానేసి సెప్పగా లచ్మితో కోరికలు పండించుకునేవోడండి. పండిన కోరికలు జీవితాంతం అలాగే ఉండిపోవాలనుకున్నాడండి. అందుకే దాన్ని పెళ్ళి సేసుకుందామనుకున్నాడండి. ముహూర్తం కూడా ఎట్టుకున్నాడండి. అయితే ఆడి కోరికలు పండనేదండి.

పుచ్చిపోనాయండి.

ముహూర్తం మూడు రోజు లుందనగా లచ్మి ఎందుకో ఫకీరుగాడి పెట్టె తీసినాదండి. దా... ఫకీరుగాడి బాబు నారాయణ ఫోటో సూసి 'ఇదేటి ఇక్కడుం' దని ఆశ్చర్యంగా అడిగినాదండి.

'అదిక్కడుండక మరేడుంటాది?' అది మా అయ్య ఫోటో' అన్నాడండి ఫకీరుగాడు.

అంతేనండి! కెవ్వున కేకేసినాదండి లచ్చిమి. ఆ కేకకే శక్తుంటే నింగీ నేలాఏకం అయిపోయి పెళయం వచ్చేసుండేదండి. కానీ ఆ కేకకి శక్తి నేదండి. అది ఎర్రికేకండి.

పకీరుగోడు బెగిరి పోనాడండి. ఏటయిందే అని బుజ్జగించి అడిగినాడండి.

'మా అయ్యకూడా ఆడే!' అని సెప్పేసి ఎక్కి ఎక్కి ఏడ్చి ఆపక నూతిలో గెంతేసి తన పాపానికి శిచ్చ ఏస్సుకున్నాదండి.

పకీరుగోడు ఆ తరవాత పిచ్చోళ్ళాగ అయిపోనాడండి. ముండల కంపెనీ వొగ్గేసేడండి. బతకడానికి ఏదో దారి కావాలిగదండీ! పోలీస్టేషను గోడ వార సిన్న టీ బడ్డీ ఎట్టుకుని సచ్చిన సావునాగ బతికేస్తున్నాడండి.

రాత్రి తొమ్మిదయ్యేదాకా ఉండి రాత్రిళ్ళు రాణి బొమ్మకాడ తొంగుంటాడండి.

• • • •

తొంగున్న వోణ్ణి లేపినారండి పోలీసులు. కళ్ళు నులుముకుని లేసి ఎందాకా అనికూడా అడక్కుండా కసాయివోడి ఎనక గొర్రెనాగ పోలీసోళ్ళ ఎనక [illegible] గోడు బయలెల్లి నాడండి.

• • • •

కుళాయి గట్టుకాడున్న శవాన్ని సూ... కేసు నమోదు సేసుకున్నాడండి గుర్నాద...

పోలీసోళ్ళు తెచ్చిన ఫకీరుగాడ్ని లాకప్పు... వాడండి.

ఆ ఎనక రక్తంలో రొట్టె ముక్కలు ము... సేరిసి కట్టినట్టుండే పెద్దాసుపత్రిలో డాక్టరు బాబు కాళ్ళు ఎవుళ్ళూ సూడకుండా పట్టేసు... కున్నాడండి. జరిగిందంతా సెప్పేసి, డాట్రుబాబు తన్నెలాగ రచ్చించాలో సెప్పేసి ఆ పైన తను దయ బాబు—పిల్లల గలోణ్ణి అనేసి కన్నీళ్ళెట్టేసుకున్నా డండి. డాట్రుబాబు సిన్న నవ్వు నవ్వేడండి. గుర్నాదం బాబు ఆ నవ్వుకి అయిదు వేలు ఖరీదు కట్టేడండి.

అంతేనండి. సింహాచెలంగోడు గుండాగి రోడ్డు మీద సచ్చిపోయినట్టు సర్టిఫికెట్టు పుట్టేనాదండి. డబ్బున్న మా రాజులయితే కేసు మరోలా గుండేదండి. దిక్కుమాలిన శవాలు అంతకంటే ముందు కెళ్లవు, బాబయ్యా!

పకీరుగాడు మూడొందల ముప్పయ్యారు సైకిళ్ళు దొంగతనం సేసి, మళ్ళీ దొంగతనం సేస్తుండగా పట్టుబడ్డాడు గనక ఆడికి ఏడాది జైలు సిచ్చ ఏసినారండి.

ఈ కదంతా సెప్పి ఇంటున్న బాబుని ఈ కత రాసి ఏం పేరు పెడతావు, బాబూ? అనడిగినావండి.

'చరిత్ర హీనులు' అన్నాడండి బాబు.

అంటే ఆళ్ళెవులండి? ఈ కతలో ఆళ్ళెక్క డున్నారండి? ★